జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 18-2-2025 శ్రీకాకుళం సంపుటి: 2 సంచిక: 251 పేజీలు: 4 వెల: రూ.7

చిట్టీ వ్యాపారుల.. వేధింపులు

* భయభ్రాంతులకు గురిచేస్తున్న కొందరు
* అనుమతుల్లేకుండా అనధికారికంగా వ్యాపారం * వీరిబారిన పడి ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నం * చోద్యం చేస్తున్న పోలీసులు

శ్రీకాకుళం క్రైం, ఫిబ్రవరి 17 (వార్త): చిట్టీ వ్యాపారు ఆగడాలు రోజురోజుకూ అధికమవుతున్నాయి. ఎటువంటి రిజిస్ట్రేషన్లు లేకుండా. అనుమతులు పొందకుండా కొందరు చిట్టీలు వ్యాపారం చేస్తున్నారు. చిట్టీ పాడిన వారి నుంచి భాళీ ప్రాంసరి నోట్లపై సంతకాలు తీసుకోవడం, చిట్టీ డబ్బులు తీర్చిన, చివరకు వారి నుండి తీసుకున్న ప్రాంసరీ నోట్లు అందజేయకుండా వారిని వేధింపులకు గురిచేస్తున్నారు. కొంతమంది డబ్బే పరమావధిగా భావించి అప్పులు ఇవ్వడం, ఆ అప్పులకు వడ్డీలు, చక్రవడ్డీలు వసూలు చేయడం చేస్తున్నారు. బాధితులు వడ్డీలు చెల్లించలేమంటే వేధింపులకు గురి చేయటం, భయపెట్టి డబ్బులు వసూలు చేయడం జిల్లాలో ఇటీవల అధికమైంది. ఆమదాలవలస మండలంలో ఓ వ్యక్తి చిట్టీ వ్యాపారి వేధింపులకు తాళలేక చివరకు ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే..

ఆమదాలవలస పట్టణానికి చెందిన అప్పలనాయుడు అనే చిట్టి వ్యాపారి వేధింపులు తాళలేక ఆమదాలవలస మండలం శ్రీహరిపురం గ్రామానికి చెందిన పొన్నాడ సురేష్ కుమార్ అనే వ్యక్తి ఈనెల 16న ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు గుర్తించి జేమ్స్ ఆస్పత్రికి వైద్య సేవల కోసం తరలించారు.

ఎస్ఐ ఎన్.బాలరాజు ఆసుపత్రికి వెళ్లి సురేష్ నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. సాయి నగర్‌కు చెందిన చిట్టీ వ్యాపారి అప్పలనాయుడు వద్ద కొన్నేళ్ల క్రితం లక్ష రూపాయలు చిట్టీని సురేష్ పాడాడు. వాయిదాల ప్రకారం చిట్టీ డబ్బులు చెల్లించాడు. చిట్టీ పాడిన సమయంలో సంతకాలతో తీసుకున్న ప్రాంసరి నోట్లు తిరిగి ఆ వ్యాపారి ఇవ్వలేదు. సరికదా.. అతని బంధువులు పేరుతో కోర్టులో కేసు వేయించి డిక్రీ తెచ్చుకున్నాడు. ఈనెల 15వ తేదీ రాత్రి చిట్టీ వ్యాపారి అప్పలనాయుడు బాధితుడు పొన్నాడ సురేష్ కుమార్ ఇంటికి వెళ్లి కోర్టు ఆర్డర్ ప్రకారం 6.30 లక్షలు చెల్లించాలని లేదంటే మళ్లీ కోర్టులు చుట్టూ తిప్పుతానంటూ కుటుంబ సభ్యులు సమక్షంలో అసభ్యకరంగా మాట్లాడి బెదిరించాడు. దీంతో మానసికంగా ఆవేదనకు గురై గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.

అప్పులు తీర్చడానికి.. దొంగయ్యాడు

అప్పు చేసి ఆలో కొన్నాడు.. దీన్ని తీర్చడానికి డైలీ ఫైనాన్స్ ద్వారా మరో అప్పు చేశాడు.. చేసిన అప్పులు కొండలా మారడంతో.. ఒక్క దెబ్బకు ఈ అప్పులన్నీ తీర్చాలని భావించి దొంగగా మారాడు. పక్కింట్లోనే దొంగతనం చేసి పోలీసులకు పట్టుబడి కటకటాల్లోకి వెళ్లాడు.. గార మండలానికి చెందిన ఓ ప్రబుద్ధుడు.. డీఎస్పీ సీహెచ్ వివేకానంద్ అందించిన వివరాలిలా ఉన్నాయి. గార పోలీసు స్టేషన్ పరిధి శాలిహుండం గ్రామంలో గతనెల 22న ఉరజాన రమణమ్మ ఇంట్లో 17.5 తులాల బంగారం సోరీకి గురైంది. ఈ మేరకు రమణమ్మ భర్త ఆదినారాయణ గార పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆదినారాయణ సింగపురం జంక్షన్‌లో పండ్ల వ్యాపారం చేస్తుంటాడు. ప్రతి రోజూ మాదిరిగా 22న ఉదయం ఆదినారాయణ, భార్య రమణమ్మ దుకాణానికి వెళ్లిపోయారు. రాత్రి 8.30 గంటలకు తిరిగి వచ్చి చూడగా ఇంటి వెనుక భాగంలో తలుపులు తెరిచి ఉన్నాయి. బీరువాలో బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ జనార్దనరావు కేసు నమోదు చేయగా సీఐ పైడపునాయుడు దర్యాప్తు నిర్వహించారు. బాధితులు కొందరిపై అనుమానం వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు అనుమానితుల కదలికలపై ఆరా తీశారు. రమణమ్మ ఇంటి పక్కనే ఉన్న జోగిరాజు విచారణ చేయగా, తానే చోరీకి పాల్పడినట్టు చెప్పాడు. చేసిన అప్పులు తీర్చలేక దొంగతనానికి పాల్పడినట్టు వివరించాడు. జనవరి 22న రమణమ్మ ఇంటి వెనుక తలుపులు వేయకపోవడాన్ని జోగిరాజు గమనించాడు. ఆమె పండ్ల దుఖానానికి వెళ్లిన తర్వాత ఇంట్లోకి చొరబడ్డాడు. ఇంట్లోని బీరువా తాళం సాయంతో తలుపులు తెరిచి పదిహేడున్నర తులాల బంగారాన్ని దొంగిలించాడు అని డీఎస్పీ తెలిపారు. ఆ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నామని, జోగిరాజును ఆదివారం గార పోలీసులు అరెస్టు చేశారని, సోమవారం రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన సీఐ పైడపునాయుడు, గార ఎస్ఐ జనార్దనరావు, వన్‌టౌన్ ఎస్ఐ ఎం.హరికృష్ణ, ఏఎస్ఐ శ్రీనివాసరావు, పీసీలు సూరిబాబు, జగదీష్, రమణమూర్తి, బాలకృష్ణలను ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అభినందించారు.

ఉద్యోగం పేరిట మోసం

* ఆలస్యంగా వెలుగులోకి
* ఇచ్ఛాపురం పోలీస్‌స్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు

ఇచ్ఛాపురం/శ్రీకాకుళం క్రైం, ఫిబ్రవరి 17 (వార్త): విదేశాల్లో ఉద్యోగం కల్పిస్తామని చెప్పి లక్షలు వసూలు చేసి మోసం చేశాడని చెబుతూ ఇచ్ఛాపురం, కంచిలి, కవిటి మండలాలకు చెందిన 70 మంది ఇచ్ఛాపురం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన కొన్నెర్ల ధర్మారెడ్డి, ఇచ్ఛాపురం మండలం తేలుకుంచి గ్రామానికి చెందిన దిలీప్‌లు ఇటలీలో పెద్ద కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తామని, నెలకు రూ.లక్ష జీతమని నమ్మబలికి, ఒక్కొక్కరి నుంచి రూ.1.20 లక్షలు వసూలు చేశారు. తాము ఢిల్లీలోని ఇమిగ్రేషన్ కార్యాలయంలో ఆరా తీయగా, ఇటలీలో అలాంటి కంపెనీయే లేదని తేలిందన్నారు. తాము తిరిగొచ్చి వారిని ప్రశ్నించగా పట్టించుకోలేదని బాధితులు తెలిపారు. దీంతో పోలీసులను ఆశ్రయించామన్నారు. బాధితులు ఫిర్యాదు చేశారని, ఈవిషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామని ఎస్ఐ ఎం.ముకుందరావు తెలిపారు.

పింఛను సొమ్ముతో పరార్

జి.సిగడాం మండలం పెంట గ్రామ సచివాలయ సర్వేయర్ చదువుల భానుప్రతాప్ రూ.49 వేల పింఛన్ నగదుతో పరారీ అయినట్లు సిబ్బంది సోమవారం తహసీల్దారు శ్రీకాంత్, ఎంపీడీవో రామకృష్ణకు ఫిర్యాదు చేశారు. 2024 జూన్ నుంచి పెంట గ్రామ సచివాలయ పరిధిలో పింఛను పంపిణీలో భాగంగా భాను ప్రతాప్‌కు బాధ్యతలు అప్పగించారు. ఫిబ్రవరి నెలకు సంబంధించి పింఛన్ల సొమ్ము రూ.1.66 లక్షలుకాగాను రూ.1.17 లక్షలు పంపిణీ చేశారు. మిగతా రూ.49 వేలు ఇస్తామని చెప్పి పరారీ అయినట్లు సచివాలయ సిబ్బంది ఫిర్యాదులో పేర్కొన్నారు.

వైభవంగా..వాసుదేవుని బ్రహ్మోత్సవాలు

* క్షేత్రపాలకుడు ఆంజనేయునికి అభిషేకంతో అంకురార్పణ
* భక్తిశ్రద్ధలతో వాసుదేవునికి ప్రత్యేక పూజలు

మందస, ఫిబ్రవరి 17(వార్త): మందస పట్టణంలోని వేంచేసిన శ్రీవాసుదేవపెరుమాళ్ బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీవాసుదేవ పెరుమాళుని 16వ బ్రహ్మోత్సవాలకు వేదపండితులు అంకురార్పణ కావించారు. భక్తులు జైశ్రీమన్నారాయణ నామస్మరణతో ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రాతఃకాల సమయమైన 5 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సుప్రభాతసేవ, ప్రాతఃకాలారాధన, నివేదన, గోష్ఠి, యాగశాలలో ధ్వారతోరణ, ధ్వజకుంభారాధన, వేద విన్నపములు, చతుస్థానార్చన, విశేషహెూమములు, పంచసూక్తపరివార, ప్రాయశ్చిత్త హెూమములు, నివేదన, నిత్యపూర్ణాహుతి, బలిహరణ, శాత్తుమురై, ప్రసాదగోష్ఠి తదితర కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు, వేదపండితులైన గోపినంబాళ్ల దాసుకూర్మాచార్యులు పర్యవేక్షణలో అర్చకులు సచ్చిదానందపాడి, అనిల్కుమార్పాండే, సంతోష్చందా శ్రీదాసాంజనేయ ఆలయాన్ని నిర్మించిన డోకి రామారావు, భాగ్యలక్ష్మి దంపతులతో పాటు భక్తులు అభిషేకం, ప్రత్యేకపూజలు నిర్వహించారు. రామారావు మాట్లాడుతూ గుడి, బడి నినాదంతో ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆలయం 15వ వార్షికోత్సవాన్ని కూడా అర్చకులు జరిపారు. సుందరకాండ పారాయణాన్ని కావించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి పెరుగుతోంది. యజ్ఞం నిర్వహణకు యాగశాలను నిర్వాహకులు సిద్ధం చేస్తున్నారు. సాయంత్రం శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం, తీర్థగోష్ఠి జరిగింది. రంగు, రంగుల విద్యుత్ దీపాలంకరణ చేశారు. ఆలయం సమీపంలో, కొత్తవీధిలో తాత్కాలిక అంగడిలు వెలిసాయి. కొత్తవీధిలో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాసుకూర్మాచార్యులు తన ఆధ్యాత్మికప్రవచనాలను అందిస్తూ... శ్రీవాసుదేవ పెరుమాళ్ బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. స్వామి వారిని బ్రహ్మోత్సవాల సమయంలో దర్శించుకుంటే మోక్షం కలుగుతుందన్నారు. క్షేత్రపాలకుడైన హనుమంతుడు ఎంతో గొప్పవాడన్నారు. నిజమైన భక్తికి చిరంజీవిగా ఉన్న ఆంజనేయుడు ప్రతిరూపమని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని.. ప్రతీ ఒక్కరిలో భక్తి, విశ్వాసం ఉండాలన్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల నుంచి వేదపండితులు అర్చకులు, ఆధ్యాత్మికవేత్తలు, భక్తులు చేరుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు జీకేనాయుడు, డోకి రామారావు, భాగ్యలక్ష్మి దంపతులు, అధికారులు వాసుదేవుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మందస పట్టణానికి చెందిన యువకులు స్వచ్ఛందంగా సేవలు అందించారు. శ్రీవాసుదేవసేవాసమితి ప్రతినిధులు శానాపతి కిషోర్ కుమార్, దేవరశెట్టి మార్కండేయులు, జామి ప్రసాద్, కరతల తిరుపతిరావు, పడ్డి సోమేశ్వరరావు, ఆండాళ్ గోష్ఠి ప్రతినిధులు పాల్గొన్నారు.

20న జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 17(వార్త): జిల్లా ప్రజా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలు ఈ నెల 20న నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీఎల్.ఎన్.వి.శ్రీధర్ రాజా పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన జారీచేసారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10.30 గం.లకు స్థాయి సంఘాల సమావేశం ప్రారంభం అవుతాయన్నారు. ఉదయం 10.30 గం.లకు 6వ స్థాయి, 11.30 గం.లకు 3వ స్థాయి, మధ్యాహ్నం 12.30 గం.లకు5వ స్థాయి సంఘం సమావేశం నిర్వహించనదం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం 2.30 గం.ల నుండి 2,4,1,7స్థాయి సంఘాల సమావేశాలు జరగనున్నట్లు ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

పరిశ్రమల్లో భద్రతకు కఠిన చర్యలు

-ప్రమాదాల నివారణకు పరిశ్రమల్లో తనిఖీలు

-కలెక్టర్ స్పష్మిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, ఫిబ్రవరి 17(వార్త): జిల్లాలోని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల అమలును కఠినంగా పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ స్పష్మిల్ దినకర్ పుండ్కర్ హెచ్చరించారు. పారిశ్రామిక యూనిట్లలో రసాయన ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని ఆయన స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా సంక్షోభ నిర్వహణ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. అమోనియా, క్లోరిన్, ఎల్పీజీ, బ్యుటెన్ వంటి మండే స్వభావం ఉన్న వాయువులను పెద్ద పరిమాణంలో నిరియోగించే పరిశ్రమల్లో కట్టుదిట్టమైన భద్రతా ప్రమాణాలు ఉండాలన్నారు.

తరచూ మాక్ డ్రిల్ నిర్వహించాలని, విష వాయువులు వెలువడే పరిశ్రమల్లో ఎప్పటికప్పుడు భద్రతా ప్రమాణాలపై తనిఖీలు నిర్వహించాలన్నారు. ఇప్పటికే పూర్తి చేసిన తనిఖీల నివేదిక ఆధారంగా అన్ని పరిశ్రమలు మార్గదర్శకాలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా సంక్షోభ నిర్వహణ కమిటీ జిల్లా స్థాయిలో సమర్థవంతమైన విపత్తు నిర్వహణ అలాగే సంక్షోభ ప్రతిస్పందనకు పూర్తి బాధ్యత వహిస్తుందని చెప్పారు. ప్రణాళిక విభాగం, సెర్చ్, రెస్క్యూ యూనిట్, ఉపశమనం, పునరావాసం, కమ్యూనికేషన్, రవాణా, లాజిస్టిక్, చివరిగా అత్యవసర సమయంలో అన్ని వైద్య సదుపాయాలను ఏర్పాటు చేయడం, ఆసుపత్రిలో మందులు, సిబ్బంది, అంబులెన్స్ అవసరమైన ఇతర సదుపాయాలు ఉండాలనే అంశాలపై సమీక్ష చేశారు. ఈ సమావేశంలో కలెక్టర్ పరిశ్రమల యాజమాన్యాలకు భద్రతా ప్రమాణాలపై పలు సూచనలు చేశారు. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ బి.రాంబాబు, జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జె.శివశంకర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, జిల్లా అగ్ని మాపక శాఖ అధికారి మోహన్‌సరావు, జిల్లా సమాచార, పౌరసంబంధాల అధికారి కే.చెన్నకేశవరావు, సివిల్ డిఫెన్స్ ఆఫీసర్ కే. పద్మలత, డిప్యూటీ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్‌ప్లోజివ్స్ జె.సర్కార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాథ స్వామి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుంచి కరుణశ్రీ, విపత్తుల నిర్వహణ డిపిఎం పి.రాము, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఉమా మహేశ్వరరావు, డిఎంహెచ్ఓ బాలకృష్ణ, ఇంకా రెడ్డిస్ లాబొరేటరీస్, యునైటెడ్ బ్రేవరేస్, నాగార్జున అగ్రికెమ్, అరబిందో ఫార్మా, ఆంధ్రా ఆర్గానిక్, స్మార్ట్ కెమ్ టెక్నాలజీ, విశాఖ డెయిరీ, సరాఖ లాబ్ తదితర పరిశ్రమల ప్రతినిధులు హాజరయ్యారు.

హైస్కూల్ ప్లస్ విధానం కొనసాగించాలి

-పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయగౌరి డిమాండ్

మందస, ఫిబ్రవరి 17(వార్త): ప్రభుత్వ విద్యా విధానాన్ని అతలాకుతలం చేసిన 117 జీవో రద్దు చేయకపోగా దాని స్థానే ప్రస్తుత కొత్త ప్రభుత్వం సవరణ జీవో అంటూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తుందని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరి దుయ్యబట్టారు. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా మందస మండల యూటీఎఫ్ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మండలంలో గల ఉపాధ్యాయ ఓటర్లందరినీ వ్యక్తిగతంగా కలవాలని సూచన చేశారు. ఈ సందర్భంగా విజయగౌరి మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి ప్లస్ టు విధానం రద్దు చేస్తామని తెలియజేయడాన్ని వెనక్కి తీసుకోవాలని, ప్లస్ టు పాఠశాలను కొనసాగించి రెగ్యులర్ అధ్యాపకులను నియమించాలన్నారు. 12వ పీఆర్సీ వైర్మన్ ను తక్షణం నియమించాలని, ఐఆర్ 30% ప్రకటించాలని, ఆర్థిక బకాయిలను చెల్లించాలని తెలియజేశారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి కాంట్రాక్ట్ ఉపాధ్యాయ , అధ్యాపకులని రెగ్యులర్ చేయాలని, యూనివర్సిటీ, డిగ్రీ, జూనియర్ కాలేజీలలో తక్షణం నియామకాలు చేపట్టాలని, జీవో నెంబర్ 3ను పునరుద్ధరించాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలలో

ఉపాధ్యాయ, అధ్యాపకులకు, సిబ్బందికి వేతన చట్టం, హెల్త్ కార్డులు, ప్రత్యేక పెన్షన్ స్కీమ్, 200 గజాల ఇంటి స్థలం, సెలవులు, సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల వ్యవస్థను యథాతథంగా కొనసాగించాలని, నిబంధనలకనుగుణంగా అధ్యాపక, ఉపాధ్యాయులకు సెలవులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లండ బాబురావు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులకు పీఎఫ్ ఖాతాలను ప్రారంభించాలని, ఉన్నత పాఠశాలలో పోస్టులన్నింటినీ అప్ గ్రేడ్ చేయాలని, గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీల చట్టాన్ని రూపొందించాలని, పండిట్, పీఈటి పోస్టులను అప్ గ్రేడ్ చేయాలన్నారు. వీటన్నింటికీ పరిష్కారం పీడీఎఫ్ ఎమ్మెల్సీను గెలిపించుకోవడం తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదన్నారు. రాష్ట్ర కౌన్సిలర్ గుంట కోదండరావు మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో వార్డెన్, ఏఎన్ఎంల నియామకాన్ని చేపట్టాలనీ, డిగ్రీ, జూనియర్ కళాశాలలో జీవో 114ను అమలు చేయాలని, అర్హత కలిగిన వారికి జూనియర్ కళాశాలల అధ్యాపకులుగా అవకాశం కల్పించే జీవో నెంబర్ 203ను పునరుద్ధరించాలన్నారు. జిల్లా కార్యదర్శి గున్న రమేష్ మాట్లాడుతూ పార్ట్ టైం, అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరరావు, జిల్లా కౌన్సిలర్లు గున్న రమణబాబు, ననపల స్వప్న తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

-కలెక్టర్ స్పష్మిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, ఫిబ్రవరి 17(వార్త): ఎపిపిఎస్‌సి ఆధ్వర్యంలో ఈ నెల 23న జరిగే గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ స్పష్మిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. పరీక్షల నిర్వహణపై కోఆర్డినేటింగ్ అధికారులు, లైజనింగ్ అధికారులు, ఛీఫ్ సూపరింటెండెంట్లు తో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ స్పష్మిల్ దినకర్ పుండ్కర్, ఎస్పి కె వి మహేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి వెంటటేశ్వర రావు తో కలసి పాల్గొని సెంటర్ల వారీగా వివిధ ప్రభుత్వ శాఖలు చేస్తున్న ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు అన్ని రకాలుగా సన్నద్ధం కావాలని ఆదేశించారు. 23వ తేదీ ఉదయం 10 నుంచి 12.30 వరకు, మధ్యాహ్నం 3 నుంచి 5.30 వరకు పరీక్ష జరుగుతుందని చెప్పారు. దీనికోసం శ్రీకాకుళం, ఎచ్చెర్ల లో మొత్తం 15పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని 5535 మంది సభ్యులు

పరీక్షలు వ్రాసనున్నట్లు తెలిపారు. ఆరోజు పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని, పటిష్టమైన పోలీసు బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతీ కేంద్రం వద్దా త్రాగునీరు, మరుగుదొడ్లు, సరైన లైటింగ్ ఉండేటట్టుగా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ఏర్పాటు చేయాలని, అవకాశం ఉన్నచోట ముందు జాగ్రత్తగా జనరేటర్‌ను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకొనే విధంగా ఆర్‌టిసి బస్సులు నడపాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వెంటటేశ్వర రావు, శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి సాయిప్రత్యుషా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బాల మురళీ క్రిష్ణ, డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా ఉద్యాన అధికారి వరప్రసాద్, యూత్ కో ఆర్డినేటర్ ఉజ్వల్, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ చక్రవర్తి, 15పరీక్షా కేంద్రాలకు నియమించిన లైజనింగ్ అధికారులు సిబ్బంది ఆయా కళాశాలల ప్రతినిధులు, సెక్షన్ ఇన్చార్జ్ లు, తదితరులు పాల్గొన్నారు.

నూకలమ్మ వారిని దర్శించుకున్న సూరిబాబు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 17(వార్త): శ్రీకాకుళంలోని 31 డివిజన్ పరిధిలోని నూకాలమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు టిడిపి డివిజన్ ఇన్చార్జి విభూతి సూరి బాబు అమ్మ వార్ని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.అర్చకులు అమ్మవారికి సూరి బాబు పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ కమిటీ సభ్యుల సేవలు ప్రశంసనీయం అని అన్నారు. ప్రజల కష్టాలను తీర్చే అమ్మవారిని దర్శించి కోవిడం మనస్సు ప్రశాంతం గా ఉందని అన్నారు.అమ్మవార్ని దర్శించుకున్న వారిలో రిటైర్డ్ వీఆర్వో మల్లేశ్వర రావు, దేసెళ్ళ మల్లిబాబు, భక్తులు ఉన్నారు.

గ్రామ సంఘాల ప్రత్యేక సమావేశం

వంగర, ఫిబ్రవరి 17(వార్త): వంగర మండలంలోని కింజంగి, శ్రీహరిపురం గ్రామాల్లో గ్రామ సంఘాలతో ప్రత్యేక సమావేశాన్ని సిసి విమల, మరువాడ ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఆర్నేపల్లి సింహాద్రి నాయుడు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. హెమ్ కంపోస్టు పిట్, కిచెన్ గార్డెన్స్ గురించి అవగాహన కల్పించారు. సింహాద్రి నాయుడు మాట్లాడుతూ, గ్రామ సంఘం లో వున్న ప్రతి సభ్యులు మీ ఇంటి ముందు లేక వెనుక కానీ వున్న ఖాలీ స్థలం లో కూరగాయలు కానీ ,ఆకు కూరలు కానీ వేసుకుంటే ఏటు వంటి పురుగు మందులు కానీ రసాయనిక ఎరువులు కానీ వేయకుండా పండించు కుని తింటే ఎలాంటి అనారారోగ్య సమస్యలు రావు అని బయట నుండి తెచ్చిన కూరలు తినటం వలన షుగర్ ,బి పి,లు కేన్సర్ వంటి రోగాలు రావటానికి కారణం అని చెప్పారు హెూం కంపోస్ట్ పిట్స్ తయారు చేసుకుని అందులో మనం ఉపయోగించి మిగులు వ్యర్థాలు అనగా మిగిలిన అన్నం,కూరయాల వ్యర్థాలు ,పండ్ల తొక్కలు ఈ పిట్ అన్నుగా చిన్న గుమ్మిలి లో వేసుకుంటే రెండు రోజుల కి ఒక్కసారి నీరు వేసి కలపాలని ఇలా తయారు అయిన కంపోస్టు మొక్కలు కు వేస్తే యరువుగా ఉపయోగ పడుతుంది అని చెప్పడం జరిగిందన్నారు. తదుపరి తదుపరి సిసి , పంచాయతీ సెక్రటరీ లు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమం లో వివోఏ లక్ష్మి , ఐ సి ఆర్ పి వి.పోలినాయుడు వివో బీ లు జి అనసూయ, బి లక్ష్మి , ఎస్ హెచ్ జి లీడర్లు సభ్యురాల్లు పాల్గొన్నారు.

కృష్ణంనాయుడుకు డాక్టరేట్

ఎచ్చెర్ల, ఫిబ్రవరి 17(వార్త): సోషల్ వర్క్ విభాగంలో పార్ట్ టైమ్ కేటగిరిలో పరిశోధన పూర్తిచేసిన పొగిరి కృష్ణం నాయుడుకు డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వ విద్యాలయం సోమవారం డాక్టరేటు ప్రకటించింది. 'శ్రీకాకుళం జిల్లాలో సీతంపేట, ఎచ్చెర్ల, శ్రీకాకుళం పట్టణంలోని స్వయం సహాక బృందాలు ద్వారా మహిళా సాధికారికత ' అనే అంశంపై ఆయన సమర్పించిన పరిశోధనా గ్రంథానికి గాను ప్రకటించారు. వర్శిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు విభాగం సీనియర్ అధ్యాపకురాలు డా. ఎం. అనురాధ పర్యవేక్షణలో ఈ పరిశోధన జరిగింది. ఈ సందర్భంగా వర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని కృష్ణ మూర్తినాయుడును అభినందించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య బి.అడ్డయ్య, ఓయస్డీ డా. యు.కావ్యజ్యోత్స్న పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ పరామర్శ

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 17(వార్త): అరకభద్ర గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకులు రంగాల కృష్ణ రెడ్డి మోటార్ బైక్ యాక్సిడెంట్ లో మృతి చెందారు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీలో ఒకటవ వార్డ్ కి చెందిన కొణతాల సారధి కుమార్తె కొణతాల ఉషారాణి(22) ఇటీవల విశాఖపట్నంలో జరిగిన ప్రమాదం లో మృతి చెందారు. ఈ కుటుంబాలను ఎమ్మెల్సీ నర్తు రామారావు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ప్రతినిధి పిలక సంతు, ఎంపీపీ బోర పుష్ప, సుగ్గ ప్రేమాకుమార్ పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

వర్శిటీ విభాగాలను ఆకస్మిక తనిఖీ చేసిన వీసీ

ఎచ్చెర్ల, ఫిబ్రవరి 17(వార్త): వర్శిటీలోని ఇంజనీరింగ్, సైన్స్, ఆర్ట్స్ కళాశాలకు చెందిన వివిధ బోధనా విభాగాలను డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతుల గదులను, కంప్యూటర్ ల్యాబ్ లు, టైం టేబుల్ లను పరిశీలించారు. అధ్యాపకులు, విద్యార్థుల హాజరు శాతాన్ని అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది కూడా సమయ పాలన పాటించాలని సూచించారు. ఆయా విభాగాలకు చెందిన మరుగుదొడ్లు, ఆర్ఓ ప్లాంటులు, విద్యుత్ సరఫరా వంటివి పరిశీలించి అవసరమైన చోట పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి వీసీ సూచించారు.

లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ చేయండి

శ్రీకాకుళం, ఫిబ్రవరి 17(వార్త): రానున్న లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. స్థానిక జిల్లా కోర్టు భవనం నందు జిల్లా లో గల న్యాయమూర్తులందరితో ఆన్లైన్లో సమావేశం ఏర్పాటు చేశారు. మార్చి 8న జరగనున్న అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ చేయమని కోరారు. కార్యక్రమంలో ఒకటవ అదనపు జిల్లా జడ్జి పి భాస్కరరావు, 3 వ అదనపు జిల్లా జడ్జి విచేక్ ఆనంద్ శ్రీనివాస్, 4 వ అదనపు జిల్లా జడ్జి ఎన్ ఎం ఫణి కుమార్, జిల్లా కార్యదర్శి న్యాయ సేవాధికార సంస్థ ఆర్.సన్యాసినాయుడు, గేదెల వాసుదేవ రావు, ఎం.అన్ననాయుడు, వై ప్రసన్నకుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.

వసతిగృహాల పరిశీలన

శ్రీకాకుళం, ఫిబ్రవరి 17(వార్త): గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయశాఖ అధికారి సంస్థ వారి ఆదేశానుసారం సీనియర్ సివిల్ జడ్జి కార్యదర్శి జిల్లా న్యాయశాఖ అధికారి సంస్థ ఆర్.సన్యాసి నాయుడు శ్రీకాకుళంలో గల బిసి హాస్టల్ ను సందర్శించారు. అచట గల పారిశుద్ధ్యం పరిశుభ్రత మౌలిక వసతులు ఆహార సదుపాయాలు గురించి ఆరా తీస్తూ తగు సూచనలు ఇస్తూ పిల్లల పట్ల శ్రద్ధ చూపాలని తెలిపారు.

స్వర్ణ భారతి లో 'సంకల్పం'

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 17(వార్త): స్థానిక స్వర్ణ భారతి జూనియర్ కళాశాల లో "సంకల్పం" కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో ఇచ్ఛాపురం పట్టణ ఎస్ఐ ఎం. ముకుంద రావు మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలు కి అలవాటు పడటం వలన జీవితం పడే కష్టాలు వాటి వల్ల చట్టం నుంచి ఎదుర్కొనే సమస్యలని విద్యార్థులకి తెలిపారు . స్వర్ణ భారతి విద్యా సంస్థల చైర్మన్ చాట్ల తులసి దాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల బాధ్యత యుతం గా , చట్టాలు పట్ల అవగాహన ఉండాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ఇన్చార్జి చాట్ల రాము , ప్రిన్సిపాల్ జల్లు జయప్రకాష్ , అధ్యాపక మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బాల కార్మికులు ఉంటే చర్యలు తప్పవు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 17 (వార్త): దుకాణాల్లో, హోటల్లో బాల కార్మికులుగా పని చేసి ఉంటే చట్టపరమైన చర్యలు తప్పవని టెక్కలి లేబర్ ఆఫీసర్ ఆ రాధ కుమారి అన్నారు. సోమవారం మండల కేంద్రం సంతబొమ్మాల్లో దుకాణాలు, హోటల్ ,డాబా, మెడికల్ షాపుల్లో ఆమె తనిఖీ చేపట్టారు. బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బాలలందరూ పాఠశాలలో ఉండాలని అన్నారు. సంతబొమ్మాలి లో బాల కార్మికులు లేరని ఆమె గుర్తించారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాలి ఏఎస్ఐ సుందర్ రావు, కోఆర్డినేటర్ పూడి జనార్దన్ రావు, చైల్డ్ లైన్ పర్సన్ మౌనిక తదితరులు ఉన్నారు.

శివరాత్రి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు

-శ్రీముఖలింగేశ్వర ఆలయంలో ఏర్పాట్లు

పరిశీలించిన ఎస్పీ మహేశ్వర రెడ్డి

జలుమూరు, ఫిబ్రవరి 17(వార్త): శ్రీముఖలింగేశ్వర ఆలయంలో శివరాత్రి ఉత్సవాల పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ నెల 26, 27, 28 తేదీల్లో మూడు రోజులు నిర్వహించుచున్న జలుమూరు మండలం, శ్రీముఖ లింగేశ్వర ఆలయంలో మహా శివరాత్రి మహోత్సవాల బందోబస్తు ఏర్పాట్లపై సోమవారం జిల్లా ఎస్పీ అధికారులతో కలిసి శ్రీముఖలింగేశ్వర స్వామి వారి శివరాత్రి ఉత్సవాలు,చక్రతీర్థ స్నానాలు సందర్భంగా ఆలయ పరిసరాలు, నది పరివాహక ప్రాంతాలు సందర్శించి,బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. మహా శివరాత్రి సందర్భంగా స్వామి వారి దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు కొరకు క్యూ లైన్లు పక్కగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఆలయం లోపల భక్తుల ప్రవేశం, మరల తిరిగి వెళ్లే మార్గాలను జిల్లా ఎస్పీ పరిశీలించి అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు కొరకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దర్శనం ప్రశాంతంగా చేసుకునేలా ఏర్పాటులు చేయాలన్నారు. ఉత్సవాలు కొరకు ఎక్కడెక్కడ పోలీస్ అధికారులు, సిబ్బంది నియమించాలని విషయం పై పూర్తిస్థాయిలో నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. చక్రతీర్థ స్నానాలు రోజున నదిలో స్వామివారి చక్రతీర్థ స్నాన ఏర్పాట్లు, బారికేడ్ల ఏర్పాట్లు అదే విధముగా రూట్ మ్యాప్ ను ఆయన పరిశీలించారు. వాహనాలు పార్కింగ్ సకు అనుకూలంగా ఉండే ప్రదేశాలను ఎస్పీ పరిశీలించారు.చక్రతీర్థ స్నానాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉండే విధంగా స్వామి వారు వెళ్లే మార్గాన తగిన భారీ క్యేడులు పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు.ట్రాఫిక్ క్రమబద్ధీకరించాలని ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా సూచిక బోర్డులను ఏర్పాట చేసి, తీసుకోవాల్సిన చర్యలు గురించి బందోబస్తు విధులు నిర్వహించడానికి వచ్చే పోలీసు అధికారులు, సిబ్బందికి వసతి సౌకర్యాలు కల్పించడం గురించి అధికారులకు పలు సూచనలు తెలియజేశారు.

ప్రణాళిక బద్ధంగా శివరాత్రి మహోత్సవాలకు బందోబస్తు స్కీమును సిద్ధం చేసి,ఇతర విభాగాల సమన్వయం తో ప్రశాంతంగా శ్రీముఖ లింగేశ్వర స్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాలు, చక్రతీర్థ స్నానాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారు లకు ఎస్పీ దిశ నిర్దేశాలు చేశారు. ఈ పరిశీలనలో టెక్కలి డీఎస్పీ డి.ఎస్.ఆర్ వి.ఎస్.ఎస్.మూర్తి,ఎస్సి సీఐ ఇమ్మనుల్ రాజు, నరసన్నపేట, ఆమదాలవలస సర్కిల్ ఇన్స్పెక్టర్లు జె.శ్రీనివాసరావు, సత్యనారాయణ, ఎస్సై అశోక, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం తీవ్రతరం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 17(వార్త): రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేకపోతే పోరాటం తీవ్రతరం చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె. కళ్యాణి హెచ్చరించారు. సోమవారం శ్రీకాకుళం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు గత 5 సంవత్సరాలుగా వేతనాలు పెంచలేదని ఆవేదన వ్యక్తం చేసారు. అంగన్వాడీలకు డిఏ కూడా అమలు చేయడం లేదని అన్నారు. టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మినిట్స్ కాపీ హామీలు అమలు చేయాలని కోరుతూ అనేక దఫాలుగా మంత్రుల నుండి ముఖ్యమంత్రి వరకు విన్నవించుకున్నామని, కాని నేటికీ ఏ ఒక్క సమస్యను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడం అన్యాయమని మండిపడ్డారు. ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ 2019 నుండి ఈనాటి వరకు అంగన్వాడి కార్మికుల జీతాలు పెరగలేదని కానీ వారిపై ప్రభుత్వ అనేక రకాలుగా యాప్ లు పేరుతో, నూతన విధానాలతో పని భారాలు పెంచుతుందే తప్ప వారి ఆర్థిక కష్టాలు మాత్రం గుర్తించడంలో ప్రభుత్వ పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. సుప్రీంకోర్టు అంగన్వాడీలు గ్రాట్యూటీకు అర్హులేనని 2022 లోనే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, ఆ తీర్పు అనుగుణంగా చంద్రబాబు ప్రభుత్వం మేనిఫెస్టోలో అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని వాపోయారు. మినీ సెంటర్లలో వర్కర్లకు తక్కువ వేతనంతో ఎక్కువ పనిభారాలు జరుగుతున్నాయని, వీటన్నింటి పరిష్కారం కొరకు మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని ప్రభుత్వ సర్వేలు నివేదికలు అందిస్తున్న ప్రభుత్వం మాత్రం జీవోను విడుదల చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేసారు. పెండింగ్లో ఉన్న సెంటర్ బిల్లులు, టిఏ బిల్లులు, కావెంట్, ఈవెంట్ బిల్లులు రెండు సంవత్సరాల నుంచి లేకుండా నిలిచిపోయాయని వెంటనే విడుదల చేయాలని అదే విధంగా రానున్న బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడి సమస్యలపై చర్చించాలని, అంగన్వాడి జీతాలు పెంచాలి, మినీలకు జీవోలు విడుదల చేయాలి, హెల్పర్ల ప్రమోషన్లలో రాజకీయ జోక్యం అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె. సూరయ్య, పట్టణ కన్వీనర్ ఆర్.ప్రకాష్, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు కె.జ్యోతి, జి.రాజేశ్వరి, కె. సంధ్యా రాణి, అంజలీభాయ్, కృష్ణభారతి, లక్ష్మి, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

పలాస మూడు రోడ్ల జంక్షన్‌లో ఆక్రమణల తొలగింపు

-అధికారులకు చుక్కలు

చూపిన ఆక్రమణదారులు

- హైడ్రామా మధ్య తొలగింపు

పలాస, ఫిబ్రవరి 17 (వార్త): పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం పరిధిలోని కాశీబుగ్గ మూడు రోడ్లు జంక్షన్లో గల ఆక్రమణల తొలగింపులో, స్వయంగా క్షేత్రస్థాయిలో పాల్గొని, పోలీస్, రెవెన్యూ, సహకారంతో తొలగింపజేస్తున్న పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు ఈ ఆక్రమణల తొలగింపు చేపట్టారు. హైడ్రామా మధ్య ఉత్కంఠ భరితంగా సాగిన తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చేపట్టారు. ఆక్రమణదారులు, అధికారులకు తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. ఆక్రమణదారులు తాము మూడు దశాబ్దాలుగా వ్యాపారం చేసుకుంటున్నమని, ఇప్పుడు ఖాళీ చేయమంటే ఎలా అని ప్రశ్నించారు. అధికారులు మీకు ఉన్న హక్కులు ఏమిటో చూపించాలని అధికారులు ప్రశ్నించడంతో ఒకానొక సమయంలో ఆక్రమ దారులు పెట్రోల్ క్యాన్ తీసుకొచ్చి భయాందోళనకు గురి చేశారు. అధికారులు సమయస్ఫూర్తితో వ్యవహరించి మీకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని, భరోసా ఇచ్చి అక్రమంలో తొలగింపు చేపట్టారు. ఈ కార్యక్రమములో స్థానిక పలాస తహసీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, కాశీబుగ్గ సిఐ పి సూర్యనారాయణ, టౌన్ ప్లానింగ్ అధికారులు వర ప్రసాద్ రావు, పురపాలక సంఘం ఉన్నతాధికారులు, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

మందస గురుకుల విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తులు

మందస, ఫిబ్రవరి 17(వార్త): మందస మండలంలోని భైరిసారంగపురం పంచాయతీ రాధాకృష్ణపురం గ్రామం సమీపంలో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులంలో 2025-2026 విద్యా సంవత్సరంలో 5వ తరగతి, ఇంటర్మీడియట్(ఎంపీసీ, బైపీసీ) గ్రూపులలో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాలకు మార్చి 6లోగా దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఎల్.లక్ష్మి చెప్పారు. 5వ తరగతిలో 80సీట్లు ఇంటర్ మొదటిసంవత్సరానికి బైపీసీలో 40, ఎంపీసీలో 40 సీట్లు ఉన్నాయన్నారు. ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక జరుగుతుందని, అర్హులైన విద్యార్థినిలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 6న 5వ తరగతికి ఉదయం 10గంటలకు, ఇంటర్ కు మధ్యాహ్నం 2గంటలకు ప్రవేశపరీక్ష జరుగుతుందన్నారు. %http://apbragcet.apcfss.in%// వెబ్ సైటులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరింత సమాచారానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపల్, ఫోన్ 9704550012 సంప్రదించాలని కోరారు.

పది, ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-కలెక్టర్ స్పష్మిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, ఫిబ్రవరి 17(వార్త): ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ పదవ తరగతి, ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సోమవారం జిల్లా కలెక్టర్ స్పష్మిల్ దినకర్ పుండ్కర్, ఎస్పి కె వి మహేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్రాత పరీక్షలు మార్చి 17వ తేదీ నుండి ఏప్రిల్ 01వ తేదీ వరకు ఉదయం 9.30 గంటలు నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతాయని చెప్పారు. జిల్లాలో ఎస్ఎస్సి పదవతరగతి పరీక్షకు హాజరుకానున్న విద్యార్థినీ విద్యార్థులు 28984 మంది అని అందునిమిత్తం జిల్లాలో 149 పరీక్ష కేంద్రాలకు 149 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 07 ఫ్లైయింగ్ స్క్వాడ్స్ టీంలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎపిఓఎస్ఎస్ ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలకు 807 మంది హాజరు కానున్నట్లు అందునిమిత్తం జిల్లాలో 08 పరీక్ష కేంద్రాలకు 08 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 02 ఫ్లైయింగ్ స్క్వాడ్స్ టీంలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే ఎపిఓఎస్ఎస్ ఇంటర్ పరీక్షలు మార్చి 03 నుండి 15వ తేదీ వరకు ఉదయం 09.00 నుండి మధ్యాహ్నం 12.00 గంటలవరకు జరుగనున్నాయని, ఆపరీక్షలకు 1553 మంది హాజరు కానున్నట్లు అందునిమిత్తం జిల్లాలో 08 పరీక్ష కేంద్రాలకు 08 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 02 ఫ్లైయింగ్ స్క్వాడ్స్ టీంలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు , పారా మెడికల్ సిబ్బంది ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు నిర్ణీత సమయానికి చేరుకోవాలన్నారు. పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. అలాగే స్ట్రాంగ్ రూమ్ ల నిర్వహణపై దృష్టి సారించాలన్నారు. రెవిన్యూ డివిజనల్ అధికారులు వారి స్థాయిలో సమావేశం నిర్వహించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య మాట్లాడుతూ పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని అందుకు సంబంధిచిన శాఖలా అధికారులు సమన్వయంతో సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వెంటక్టేశ్వర రావు, శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి సాయిప్రత్యుషా, ఎసిఇలియాశ్రీ అలీఖాన్, జిల్లా ఒకేషనల్ అధికారి తవిటినాయుడు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బాల మురళీ క్రిష్ణ, డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా ఉద్యాన అధికారి వరప్రసాద్, యూత్ కో ఆర్డినేటర్ ఉజ్వల్, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పేదల కొట్టుపై దౌర్జన్యమా?

-ప్రజా సంఘాల ఆవేదన

పలాస, ఫిబ్రవరి 17 (వార్త): ప్రజాస్వామ్యానికి మారు పేరు గా ఉన్న పలాస మున్సిపాలిటీ లో ని పేద కుటుంబం పై కొత్త సర్కార్ నిబంధనలు అమలు చెయడంపై పలువురు అభ్యంతరము వ్యక్తము చేస్తన్నారు. గత రెండు ఇళ్ళనే జీవనోపాధి పొందుతున్న చిన్న షాపుని తొలగించడం తొలగించడంపై పలువురు విమర్శిస్తున్నారు. పలాస కాశీబుగ్గ లోని మున్సిపాలిటీలో పెద్ద పెద్ద వ్యాపారస్తులు కాల్వలు ఆక్రమం చేసుకొని పెద్దపెద్ద వ్యాపారస్తులు బిజినెస్ చేస్తుంటే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఒక సామాన్య కుటుంబం పై సామరస్యంగా పరిష్కరించలేకపోయిన పరిస్థితి మానవీయమసుడికి తప్పుపట్టే పరిస్థితి ఉదని. పలువురు తప్ప పడుతున్నారు. సోమవారం సాయంకాలం జరిగిన సంఘటన యుద్ధ వాతావరణం వాతావరణం లాగా మారింది.. ప్రశాంతంగా ఉండే నీలికమల్ ప్రాంతాము యుద్ధ వాతావరణం కల్పించే విధంగా మారింది. చుట్టూ జనం వాహనాలు నిలిచిపోయాయి ఏం జరిగింది ఏం జరిగింది. అనే సంభాషణకు ఓ కిల్లి కొట్టు తొలగించినట్లు ఇంతగా రాద్ధాంతమా అని పలువురు అభ్రిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పేద వావినికి మేలు చేస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చినా ప్రభుత్వం మాటతప్పిందిని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఓ చిన్న

కుటుంబం ఇంతలా రాద్ధాంతం మూడు రోడ్లు మధ్యలో అందరూ ముక్కున వదిలేసుకుంటున్నారు. ఏదో నక్సలైట్లు లాగా మూడు రోజుల జంక్షన్ లో ట్రాఫిక్ సామాన్య కుటుంబానికి నచ్చ చెప్పలేని పరిస్థితి మున్సిపల్ కమిషనర్కి తెలియకుండా పోయిందని వాపోతున్నారు.

నేత్ర వైద్య శిబిరం విజయవంతం

పలాస, ఫిబ్రవరి 17 (వార్త): శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలాస సత్య సాయి సేవ సమితి, సాయి ప్రశాంతి మందిరంలో ఉచిత కంటి శుక్లాల నిర్ధారణ శిబిరం సోమవారం నిర్వహించారు. ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 79 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగులు హాజరు కాగా 55 మంది ఆపరేషన్ కు ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమం లో కంటి వైద్య నిపుణులు సురేష్ క్యాంపు కోఆర్డినేటర్ సాయి, కన్సినర్ జగదీష్, శ్రీకాకుళం సాధన శిబిరం ఇంచార్జి జె సి హెచ్ శ్రీనివాస్, కౌంత్యోధు,కృష్ణ స్వామి, కామేశ్వరరావు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలుచేయాలి

పలాస, ఫిబ్రవరి 17 (వార్త): గత సంవత్సర కాలంగా ఆందోళన, సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని అంగన్వాడీ నాయకులు బి సునీత, కె జ్యోతి, పి అప్పలనరసమ్మ తదితరులు డిమాండ్ చేశారు. హామీలు అమలుకై రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్స్ %&% హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) పిలుపులో భాగంగా సోమవారం స్థానిక ఐసీడీయస్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మె కాలంలో వేతనాలు పెంపు దలకు, గ్రాడ్యూటి చెల్లించుటకు, యాపులు తగ్గించుటకు హామీ ఇచ్చారని అన్నారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటరులుగా మారుస్తామని, సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు వర్తింప జేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆర్ భవాని, బి చామంతి, బి సునీత, పద్మ, నిర్మల, అంగన్వాడీలు పాల్గొన్నారు.

పొత్తంగి ఆలయ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీమంత్రి శివాజీ

మందస, ఫిబ్రవరి 17(వార్త): మందస మండలంలోని పొత్తంగి గ్రామంలో జరిగిన చెవిటమ్మతల్లి, భూలోకమాత, కొత్తమ్మతల్లి విగ్రహాల ప్రాణ ప్రతిష్ట, మందిర ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గౌతు శ్యామసుందర శివాజీ పాల్గొన్నారు. గ్రామస్తులు ఆయన ప్రత్యేక ఆహ్వానం పలుకగా.. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు శివాజీకి తీర్థ, ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా సంతతోటలో జరిగిన ప్రైవేటు కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నారు. ఆయనతో పాటు టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, కార్యదర్శి లబ్బ రుద్రయ్య, బోర వాసురెడ్డి, కొర్రాయి సూర్యనారాయణ, బుడ్డెపు కృష్ణారావు, పత్రి లక్ష్మణరావు, జేసీ ఈశ్వరరావు, రాజేంద్రపాణిగ్రాహి, దల్లి లోకనాథం, కదంబాల చలపతి, అగ్గన్న శ్రీరాములు పాల్గొన్నారు.

పలాస-కాశీబుగ్గలో ఖాళీ స్థలాల గుర్తింపు

పలాస, ఫిబ్రవరి 17 (వార్త): ప్రభుత్వం వారి ఆదేశాల ప్రకారం పలాస కాశీబుగ్గ పురపాలక సంఘంలోని ఖాళీ స్థలాలను గుర్తించి, ఆయా స్థలాలలో జంగిల్ క్లియరెన్స్ చేసి, పరిశుభ్రంగా ఉంచేందుకు వాటిపై చర్యలు తీసుకొనుటకు అడ్మిన్, శానిటేషన్, ఎమినిటీస్, ప్లానింగ్ సెక్రటరీలతో కలిసి పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ నడిపిన రామారావు సమావేశం నిర్వహించారు. అన్ని సచివాలయంల పరిధిలో గల ఖాళీ స్థలాలను గుర్తించి, మూడు రోజులలో జంగిల్ క్లియరెన్స్ చేసి వారి వారి స్థలాలను శుభ్రంగా ఉంచుకొని, ఖాళీ స్థలాలు పన్ను (వి ఎల్ టి) ను చెల్లించవలసినదిగా స్థల యజమానులను కోరాలని, అలా చేయని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించవలసిందిగా పేర్కొన్నారు. సమావేశంలో పురపాలక సంఘం రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారి సత్యనారాయణ, రెవెన్యూ అధికారులు అమర్, అప్పల స్వామి, అప్పలస్వామి ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లకు సంబంధించిన డిఈ కనక రాజు, ఉన్నతాధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

కిష్టపురంలో నేడు మెగా వైద్య శిబిరం

పలాస, ఫిబ్రవరి 17 (వార్త): కిష్టపురం గ్రామంలో నేడే గ్లో సంస్థ ఆధ్వర్యంలో రాగోలు జేమ్స్ హాస్పిటల్, కిష్టిపురం యువత సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది రాష్ట్ర శ్రీ సైన సాధికారిక కమిటీ మెంబర్ బిఎన్ కృష్ణంరాజుతెలిపారు. గ్రామం అంతా యువకులు పరిశుభ్రం చేశారు. వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలపకుండా గ్రామం మొత్తం పరిశుభ్రం చేయించారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎముకులకు సంబంధించి, కానీ గుండకు సంబంధించి, గాని చెవి ముక్కు గొంతుకు సంబంధించి గాని, చర్మవ్యాధులు గాని, బీపీ షుగర్ గాని ఎటువంటి అనారోగ్యంతో బాధపడిన అనారోగ్యం లాగా కనిపించిన ఈ సేవలను సద్వినియోగం చేసుకోగలరుని కోరారు. వైద్యము, పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితం. ఆపరేషన్ కు ఎంపికైన వారు ఉచితంగా జిమ్స్ హాస్పిటల్ లో వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. ఇలాంటి అద్భుతమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటు, మీ ఇరుగుపొరుగులు వారుకి , తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.డిలేశ్వరరావు పంచాయితీ తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రెటరీ. సిందిరి.నారాయణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు .

రాజకీయ ఒత్తిడితోనే చెక్ పవర్ రద్దు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 17(వార్త): మండపల్లి పంచాయతీ సర్పంచ్ పిట్ట శేషమ్మ తన చెక్ పవర్ రద్దును ఖండించారు. రాజకీయ ఒత్తిడితోనే అధికారులు ఈ చర్యలకు పాలపడ్డారన్నారు. 85 లక్షల నిధులు దుర్వినియోగం జరిగాయని, అధికారులు తెలిపినట్లు వచ్చిన వార్తల్లో నిజం లేదని తన నాలుగేళ్ల పదవీ కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని నాలుగేళ్లలో నలుగురు కార్యదర్శులు మారారని తనకు ఏనాడు పంచాయతీ తీర్మానం గాని సర్పంచ్ దగ్గర ఉండవ లసిన ఇతర అధికార రికార్డులు గాని తనకు ఇవ్వలేదని ఇదే విషయం జిల్లా పంచాయతీ అధికారికి తెలియజేయడం జరిగిందని అన్నారు. తనకు రికార్డులు అప్పగిస్తే అన్ని ఆధారాలతో సహా నిరూపిస్తానని అన్నారు. పెద్ద మొత్తం లో అవక తవకలు జరిగితే విజిలెన్స్ అధికారులు దర్యాప్తు చేస్తారని అన్నారు. సకాలంలో బిల్లులు రానప్పటికీ నా సొంత డబ్బులతో అభివృద్ధి పనులు చేయించానని ఏనాడు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేయలేదని ఒక్కరోజు కూడా పంచాయతీ సొమ్ము అడ్వాన్స్ గా తీసుకోలేదన్నారు. ఇదంతా కొంతమంది రాజకీయ నాయకులు అధికారులపై ఒత్తిడి తెచ్చి తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. అలాగే తనపై ఫిర్యాదు చేసిన వ్యక్తి గతంలో చాలామంది వద్ద డబ్బులు తీసుకొని మండపం వద్ద తప్పులు కూడా కట్టిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. అవినీతికి పాల్పడిన వ్యక్తి అవినీతి జరిగిందని అనడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక మహిళ సర్పంచ్ ఎదుగుదలను ఓర్వలేక ఇలాంటి నిందలు వేస్తున్నారని అన్నారు. 2021 నుండి 2025 వరకు సుమారు 40 పంచాయతీ అభివృద్ధి పనులు 1 కోటి 20 లక్షల రూపాయలతో జరిగాయని, ఇంకా 30 లక్షలు రూపాయల పంచాయితీ నుండి సొమ్ము రావాల్సి ఉందన్నారు.

రైతులకు ఐడీ నెంబర్లు కేటాయించాలి

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 17(వార్త): రైతులందరికీ ఐడీ నెంబర్లు కేటాయించాలని తహసీల్దార్ ఎన్. వెంకట రావు అన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ మీద శిక్షణ ఇచ్చారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ లో వి అర్ ఓ ల బాధ్యతలు, ఎలా చెయ్యాలనేది వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి భార్గవి పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546